# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.16.08.2025.

## సత్యనారాయణపురం పోలీసు స్టేషన్ పరిదిలోని (UPIX) చీటింగ్ కేసులో నింధితుల అరెస్ట్

ది **14.04.2025**వ తేదీన నరసరావుపేట కు చెందిన త్రిపురమల్లు శ్రీనివాసరావు మరియు కలవకొల్లు దిలీప్ కుమార్ అను వార్లు పోలీసు స్టేషన్ కు వచ్చి సత్యనారాయణ పురం ఆధిశేషయ్య వీధిలో UPIX క్రియేషన్ కంపెనీలో హాలివుడ్ సినిమాలకు యానిమేషన్ వర్క్ జరుగుతున్నాయని ఇది ఇంటర్ నేషనల్ గా ఏర్పడిన కంపెనీ అని దీనిలో పెట్టుబడి పెడితే ఎక్కువ లాబాలు ఇస్తామని చెప్పి సుమారు 20 కోట్లవరకు పెట్టుబడి పెట్టించి మోసం చేశారని ఇచ్చిన ఫిర్యాదులపై సత్యనారాయణ పురం పోలీసు స్టేషన్ వారు 1) Cr. No **114/2025** U/S 420, 406 IPC/318(4), 316(2), 338, 316(5) BNS, 120(b), 468 and 471 IPC & Sec 5 of Andhra Pradesh Protection of Depositors of the Financial Establishment Act-1999 మరియు 2) 115/2025 420, 406 IPC/318(4), 316(2) BNS & Sec 5 of Andhra Pradesh Protection of Depositors of the Financial Establishment Act-1999. గా కేసులు నమోదు చేయడం జరిగింది.

సదరు ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన నగర పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజశేఖర బాబు ఐ.పి.ఎస్. గారి ఆదేశాల మేరకు డి.సి.పి. శ్రీ కె.తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారి ఆద్వర్యంలో విచారణ అధికారి నార్త్ ఏ.సి.పి. డా. స్రవంతి రాయ్ గారు, నలుగురు ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బందితో ప్రత్యేకమైన సీట్ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

సదరు ప్రత్యేక సీట్ బృంధం వారు ఆదునిక సాంకేతికతను ఆధారంగా చేసుకుని ధర్యాప్తును ప్రారంభించడం జరిగింది. ఈ ధర్యాప్తులో బాగంగా ఈ రోజు సదరు ప్రత్యేక బృందాలకు రాబడిన పక్కా సమాచారం మేరకు ఈ కేసులలో నర్సారావు పేట ఏరియాలో నిందితులైన ఇద్దరు వ్యక్తులను మరియు విజయవాడలో ప్రధాన నింధితుడిని అదుపులోనికి తీసుకుని విచారించి వీరి వద్ద నుండి సుమారు 90 లక్షల రూపాయల విలువైన 354 గ్రాముల బంగారు ఆభరణాలు, 21 కె.జి.ల వెండిని ఆభరణాలు, ఒక XUV కారుని, ఒక బి.ఎం.డబ్ల్యూ బైకును, కంప్యూటర్లను స్వాదీనం చేసుకోవడం జరిగింది మరియు వారి బ్యాంక్ అక్కౌంట్ లను ఫ్రీజ్ చేయడం జరిగింది. అనంతరం వారిని అరెస్టు చేయడం జరిగింది. ఇవి కాకుండా నింధితులకు సంబందించిన సుమారు 23 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల అటాచ్ మెంట్ కు పెట్టడం జరుగుతుంది.

నిందితుడి వివరాలు :

1. విజయవాడ, సత్యనారాయణ పురం ఏరియాకు నిడుమోలు వెంకట సత్య లక్ష్మి కిరణ్ (33 సం)

2. గుంటూరు జిల్లా, కృష్ణా నగర్ ఏరియాకు చెందిన మిట్టపల్లి రాజేంద్ర బాబు @ రాజు (63 సం.)

3. గుంటూరు జిల్లా, కృష్ణా నగర్ ఏరియాకు చెందిన మిట్టపల్లి రాజీవ్ కృష్ణ ( 30 సం.)

వివరాల్లోకి వెళితే ....

2014 వ సంవత్సరంలో నిడుమోలు వెంకట సత్య లక్ష్మి కిరణ్ అనే వ్యక్తి విజయవాడ సత్యనారాయణపురం ps పరిధిలో గల అది శేషయ్య వీధి లో Upix అనే యానిమేషన్ కంపెనీ ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో సుమారు 70 మంది స్టాఫ్ పని చేసేవాళ్ళు. ఈ క్రమంలో కిరణ్ కి పేరం మాల్యాద్రి, అతని కొడుకు పేరం మహేశ్వర రెడ్డి, కోత్తురి వేణుగోపాల్ రావు, మిట్టపల్లి రాజేంద్ర బాబు ఇతని కొడుకు మిట్టపల్లి రాజీవ్ కృష్ణ వారు

పరిచయమై అంధరూ ఏ విధంగానైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో 2018 సంవత్సరంలో వీరందరూ ఒక గ్రూప్ గా ఏర్పడి పన్నెండు నెలలకు పదికి పది లక్షలు, మరియు పన్నెండు నెలలకు కోటి కి కోటి రూపాయలు డిపాజిట్ చేసేవారికి ఆదిక డబ్బులు ఇచ్చే విధముగా ఈ కంపెనీలో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని మాయ మాటలు చెప్పి అమాయక ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశంతో వీరు ముందుగా పెట్టుబడి పెట్టి లాభాలు సంపాధించినట్లు చూపిస్తూ వారికి మాయ మాటల ద్వారా ఆకర్షించారు. ఈ క్రమంలో వీరు పెట్టుబడులు పెట్టి అధిక లాభాలు తీసుకున్నారు అదే విధముగా వీళ్ళ బందువులు మరియు స్నేహితులతో డిపాజిట్ లు చేయించి డిపాజిట్ లను చేయించినదుకు కమీషన్ లను మరియు పెట్టుబడుల నుండి వచ్చిన డబ్బులను వారి సొంత ఖాతాలలో మళ్ళించుకున్నారు. ఇందులో మోసపోయిన వాళ్ళలో వీరి సమీప ప్రాంతాలైన నర్సారావు పేట, గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు చెందిన భాధితులు ఎక్కువగా ఉన్నారు. భాధితులు సుమారు 183 మంది సుమారు 353 కోట్ల రూపాయలను నగదును upix groups కంపెనీలో పెట్టుబడి పెట్టి నష్టపోయినారు. పైన తెలిపిన నింధితులు 2024 సంవత్సరం చివరకు సుమారుగా 194 కోట్ల రూపాయలు వరకు డిపాజిట్ లను వారి సొంత ఖాతాలలోకి మళ్లించుకుని వాడుకున్నారు.

ఈ కేసులను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన సీట్ అదికారులను మరియు సిబ్బందిని నగదు రివార్డులతో సత్కరించి అభినంధించారు.

★★★